RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 46 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 9 శుక్రవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.15 వేల విరాళం



ఇబ్రహీంపట్నం, మే 8 ( నగరనిజం) : దేవాలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నందివనపర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజునాయక్ పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈదమ్మ దేవాలయ నిర్మాణానికి నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు నాయక్ వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రు.15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయాల నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం అలవర్చుకున్నప్పుడే ఆధ్యాత్మికత పెంపొందుతుందని అన్నారు. ఈదమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ ఈదమ్మా తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈదమ్మ తల్లి దయతో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుభిక్షంగా వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు. ఈదమ్మ తల్లి దయతో గ్రామానికి ఆధ్యాత్మికం రావాలని కోరారు. ఆలయాల నిర్మాణానికి తమ వంతుగా వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఈదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు డాక్టర్ రాజునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు గణేష్ నాయక్, వినోద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థంగా ప్రజలకు సేవలందించిన వ్యక్తి ' బడ్డు నర్సింహ '

- కామ్రేడ్ బడ్డు నర్సింహ ఆశయ సాధనకు కృషి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్
- ఇబ్రహీంపట్నంలో కామ్రేడ్ బడ్డు నర్సింహ 4వ వర్ధంతి




ఇబ్రహీంపట్నం, మే 8 ( నగరనిజం ) : నిస్వార్థంగా ప్రజలకు సేవలందించిన వ్యక్తి కామ్రేడ్ బడ్డు నర్సింహ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కామ్రేడ్ పాషా,నరహరి స్మారక కేంద్రంలో కామ్రేడ్ బడ్డు నర్సింహ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి సీపీఐ(ఎం) నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ... మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో పేద కుటుంబంలో పుట్టి పెరిగి తెలంగాణ సాయిధ పోరాటంను స్ఫూర్తిగా తీసుకోని బీమ్ రెడ్డి నరసింహారెడ్డి, కాచం కృష్ణమూర్తి, మల్లు స్వరాజ్యం, పోచమోని జంగయ్య, కోటప్ప, ఆడివయ్య, కామ్రేడ్ పాషా,నరహరి, శ్రీరామ్ వెంకటయ్య, తన తండ్రి బడ్డు సాలయ్య అడుగు జాడల్లో నడిసి భూమి, కూలి పోరాటాలో ముందుండి పోరాడిన నాయకుడు కామ్రేడ్ బడ్డు నర్సింహా అని అన్నారు. కార్మిక, కర్షకుల ఐక్యం చేసి వర్గ పోరాటాలు చేశారన్నారు. ఇబ్రహీంపట్నంలో పేదవాళ్ళ కోసం ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేశాడని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. సామజిక సంఘాలలో, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శిగా హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. తుదిశ్వాస వరకు నిజాయితీగా పార్టీకి, ప్రజలకు సేవలందించిన వ్యక్తి కామ్రేడ్ బడ్డు నర్సింహా అని అన్నారు. కానీ ప్రపంచ వ్యాపితంగా పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కలిగించినటువంటి కరోనా మహమ్మారి సమయంలో బడ్డు నర్సింహ అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జంగయ్య, మండల కార్యదర్శి బుగ్గరాములు, మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ, మున్సిపల్ కమిటీ సభ్యులు శంకర్, వీరేశం, బి.యాదగిరి, మండల నాయకులు, జె.దాసు, బి.రమేష్, శ్రీకాంత్, మహేష్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ ఫోరమ్ మహబూబ్ నగర్ మండలం అధ్యక్షులుగా జి.ప్రసాద్ ముదిరాజ్ ఎన్నిక



- నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్

మే 8,(నగరనిజం ప్రతినిధి)సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్స్ ఫోరమ్ మహబూబ్ నగర్ మండలం అధ్యక్షులుగా కోడూరు గ్రామానికి చెందిన జి.ప్రసాద్ ముదిరాజ్ నియమితులయ్యారు.ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేష్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా ప్రసాద్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరకద్రలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన పాత్రికేయులు



మే 8,(నగరనిజం ప్రతినిధి) సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు ఎలాంటి అనుమతులు లేకుండా సోదాలు,దాడి చేయడాన్ని నిరసిస్తూ,గురువారం దేవరకద్రలోని పాత్రికేయుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఇది పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా పేర్కొంటూ ముక్తకంఠంతో ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ, రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదు. వార్తలు రాస్తే కేసులు దాడులు చేయడం సరికాదు. దీనిబట్టి ప్రజాస్వామిక విలువలను పాటించడం లేదని తెలుస్తుంది.జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షులు రాజశేఖర్,కోశాధికారి యాకోబు,జర్నలిస్టు సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్,రఘువీర్, సంతోష్ పాల్గొన్నారు.

## పెళ్లి రోజు వేళ.. సుప్రభాత సేవ.

- శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకున్న పొంగులేటి దంపతులు



ఖమ్మం: మే 8, ( నగర నిజం బ్యూరో ):భద్రాచలం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి – మాధురి దంపతులు భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామిని గురువారం దర్శించుకున్నారు. పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో స్వామివారి సుప్రభాత సేవకు హాజరయ్యారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి గోత్ర నామాలతో పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి దంపతులు ఐటీసీ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పోతిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం: మే 8, ( నగర నిజం ప్రతినిధి ):నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం లో లిక్కి పెద్ద మద్దయ్య,సుజాత కుమారుడు కోటేశ్వరరావు–ఉమారాణి వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలు బహుకరించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

- ఈ పి ఎఫ్ నుండి జి పి ఎఫ్ చేయాలి టిజియుఈఈ యు సీఐటీయూ.



ఖమ్మం: మే 8, ( నగర నిజం బ్యూరో):విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులకి కార్మికులకి ఆర్టిజన్ అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఇ ఆఫీసు నందు దరఖాస్తు ఇవ్వడం జరిగినది. శాఖలో చాలా తక్కువ మంది ఉద్యోగులు ఉన్నారని నిరంతరం కష్టపడి పని చేస్తున్నారని అహర్నిశలు కష్టపడి పనిచేసే ఉద్యోగులకు అందరికీ టెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈపీఎఫ్ నుండి జి పీఎఫ్ కి మార్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరుగుతుంది అని ఖమ్మం జిల్లా కమిటీ పేర్కొన్నది . ఇదే రోజు కార్మికుల హక్కుల కోసం పనిచేసిన మాజీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ కి నివాళులు అర్పించడం జరిగినది . ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం .ప్రసాద్ జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు ఎల్వి కృష్ణారావు ఎం.రాధ తదితరులు పాల్గొన్నారు.


## భారత సైన్యానికి సంఘీభావంగా శాంతియుత ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 8, ( నగరనిజంబ్యూరో ): పహల్గామ్ దాడులకు దీటుగా సింధూర్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భారత సైన్యానికి సంఘీభావంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పెవిలియన్ గ్రౌండ్ అమరవీరుల స్థూపం వరకు శాంతియుత ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ.దుర్గా ప్రసాద్.ఈ కార్యక్రమంలో వారితో పాటు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల.సౌజన్య,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగాండ్ల.దీపక్ చౌదరి,అనుబంధ సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పేద జంటలకు వివాహం చేయడం గొప్ప వరం మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా






దిల్‌సుఖ్‌నగర్ / నగరనిజం :మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో 220 వ ఉచిత వివాహం వరుడు విజయ్ కుమార్ వధువు విమల (పాయల్) తో హిందూ సంప్రదాయం ప్రకారం ఉచిత వివాహం జరిపించారు. ఈ ఉచిత వివాహానికి సహకరించిన సుధాకర్ ఉదయలక్ష్మి కుమారుడు సచిన్, సంధ్య గార్ల ఆర్థిక సహకారంతో నాగోల్, మోహన్ నగర్ ధ్యాసాంజనేయ స్వామి దేవాలయంలో పేద జంటకు వివాహం జరిపించామని మొగులపల్లి ఉపేందర్ గుప్తా తెలిపారు. ఈ నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని మనసా వాచా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమం దేవుడిచ్చిన వరంగా భావిస్తానని ఆయన తెలిపారు.ఎవరైనా పేదవారు వివాహం జరిపించుకోలేని పరిస్థితుల్లో ఉంటే 15 రోజుల ముందు మమ్మలను సంప్రదిస్తే ఆ పేద జంటకు పుస్తెలు, మెట్టెలు పెళ్లికి వచ్చిన వారికి భోజనం సదుపాయం కల్పిస్తామని వారు అన్నారు. ఈ ఉచిత వివాహ కార్యక్రమానికి మాజీ డిజిపి జయచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్ గుప్తా, ఆశ్రయ ఓం ఆర్గనైజేషన్ సభ్యురాలు పార్టీల గ్రేస్, తుమ్మల బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళికాదేవి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

- కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 8:వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కాళికాదేవి దేవస్థాన పాలకమండలి పదవి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమంనిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు సభ్యులచే పదవి ప్రమాణస్వీకార కార్యక్రమం చేయించిన తదనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి. బస్వరాజు చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్గా ఎన్నికైన బస్వరాజు ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆలయ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేసి దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాలకవర్గ కమిటీకి తెలిపారు. నూతనంగా ఏర్పడిన శ్రీ కాళికాదేవి ఆలయ కమిటీ పాలకవర్గానికి చైర్మన్, డైరెక్టర్లకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీపీపీసీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, ఉత్తమ్ చంద్, చేనిమిళ్ల మల్లికార్జున్, బిసి సంఘం జాతీయ నాయకులు రాజ్ కుమార్ కందుకూరి, బిసి సంఘం రాష్ట్ర నాయకులు షకూర్, భద్రేశ్వర దేవాలయ చైర్మన్ కిరణ్ కుమార్, పొట్లీ మహారాజ్ దేవాలయ చైర్మన్ ప్రసాద్ గౌడ్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భీమలింగం, స్టేషన్ హనుమాన్ దేవాలయ చైర్మన్, నగరేశ్వర దేవాలయ చైర్మన్ దాదాపురం సతీష్, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు

- తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ



ఖమ్మం:మే 8, ( నగర నిజం బ్యూరో):ఖమ్మం : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శీలారపు దామోదర రాజనర్సింహ ఖమ్మం నియోజకవర్గ లో మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో హెలిప్యాడ్ వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ బోకియో అందించి స్వాగతం పలికారు .ఖమ్మం నియోజకవర్గం లో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల శంకుస్థాపనకు విచ్చేసిన శంకుస్థాపన చేసిన దామోదర్ రాజనరసింహ తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు మర్యాదపూర్వకంగా కలిసి న మాదిగ అనుబంధ సంఘాల దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయా ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ మైనారిటీ సంఘం నాయకులు ఇంతియాజ్ దండోరా నాయకులు వెంకయ్య వంశీ గురవయ్య వెంకన్న సురేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# టి.ఆర్.ఎస్ శ్రేణులకు జీవితం అంకితం: జిఎంఆర్

- ఘనంగా గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు
- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి , నాయకులు
- గజమాలతో సత్కరించిన తెరాస శ్రేణులు



యాదగిరిగుట్ట, మే,8 మ(నగరనిజం న్యూస్) :తమను ఆశీర్వదిస్తూ, తమ వెంట నడుస్తున్న ఆలేరు నియోజకవర్గ ప్రజలకు , పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు,శ్రేణులకు జీవితాంతం రుణపడి ఉంటామని టి ఆర్ ఎస్ నేత, NDCCB మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు నియోజక వర్గం వ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా పార్టీ శ్రేణులు జరుపుకున్నారు.. గురువారం ఆలేరు నియోజకవర్గం లోని 8 మండలాల్లో కేక్ కటింగ్లు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. యాదగిరిగుట్ట పట్టణం లోని గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి గారికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత గారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సతీసమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి పాదాల వద్ద గొంగిడి దంపతులను గజమాలతో సత్కరించి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం భారీ ర్యాలీగా గుండ్లపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిమాన నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

- ముమ్మరంగా సాగుతున్న శిబిరాలు - క్రీడాకారుల నుండి అనూహ్యస్పందన
- సందడిగా కొనసాగుతున్న స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంప్స్



హైదరాబాద్ మే 8 (నగర నిజం న్యూస్ ): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్పోర్ట్స్ స్టేడియాలతో పాటు 32 జిల్లా కేంద్రాల్లో ఈ ఉదయం నుండి ఈ శిబిరాలకు అనూహ్య స్పందన కనిపిస్తోంది రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాలలో పాల్గొంటున్న యువ క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అందజేసింది. క్రీడా సామాగ్రిని అందించడంతోపాటు ఆయా క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా వ్యవహరించే అర్హులైన సీనియర్ ప్లేయర్లకు గౌరవ వేతనం కూడా పెంచింది. దీనితో ప్రతి 20 మంది క్రీడాకారులకు ఒక కోచ్ చొప్పున వివిధ క్రీడాంశాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఈ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గతంలో 2500 మంది క్రీడాకారులు నగరంలో వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనగా, ఇప్పటికే దాదాపు ఐదు వేల మంది ఈ శిబిరాల్లో పాల్గొనడానికి మంది ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంకా ప్రతిరోజు కూడా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. గతం కంటే రెట్టింపు వేసవి శిక్షణ శిబిరాలు ఏదో మొక్కుబడిగా నామమాత్రంగా నిర్వహించకుండా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అందుబాటులోకి తీసుకురావడం పిల్లలతో పాటు పేరెంట్స్ ను కూడా క్యాంపులలో భాగస్వామ్యం చేయడం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం అలాగే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ మధ్య విరివిగా ప్రచారం చేయడం మొదలైన అంశాలను కలిపి ఈసారి గతం కంటే రెట్టింపైన స్పందన, ఉత్సాహం లభిస్తోంది.

**• సందడిగా స్టేడియాలు**

ఈ సంవత్సరం జంట నగరాల స్టేడియంలో ప్రయోగాత్మకంగా ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొనే విద్యార్థుల తల్లిదండ్రులకు యోగా మరియు జుంబా డాన్స్ ఉచితంగాకార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడం తో పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొనడంతో స్టేడియాల్లో సందడి కనిపిస్తుంది . శిబిరాల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల మెడికల్ సదుపాయాలు మరియు మంచినీటి వసతి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేయడంతో ఈ సంవత్సరం ఈ క్యాంప్స్ కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఛాంపియన్ లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా... సమ్మర్ కోచింగ్ క్యాంపు కేవలం టైంపాస్ కి మాత్రమే కాకుండా ఈ క్యాంపు లలో మంచి ప్రతిభ కన పరిచిన విద్యార్థినీ విద్యార్థుల సమాచారాన్ని సంక్షిప్తం చేసి ఆన్లైన్లో వారు నమోదు చేసుకున్న వివరాల ద్వారా ఆయా క్రీడా పోటీల సందర్భంగా ఆసక్తి ఉన్నవారిని ఆయా క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల సెలక్షన్ల సందర్భంగావారికి సమాచారం ఇవ్వాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే విధంగా ఏడాది పొడుగునా ఏదైనా కార్యక్రమాలు నిర్వహిస్తే వారిని అందులో భాగస్వామ్యం చేసే విధంగా ఆలోచనలుచేస్తున్నారు. తల్లిదండ్రులకు ఉచిత యోగ/ జుంబా డాన్స్ ఏర్పాటు చేయడంతో ప్లేయర్స్ తో పాటు పేరెంట్స్ ఉత్సాహం మునుపెన్నడూ లేని విధంగా ఈసారి స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులలో యువ క్రీడాకారులుజోష్ తో పాల్గొంటున్నారు. కేవలం సరదా కోసం సమ్మర్ క్యాంపులు లో పాల్గొనడమే కాకుండా అభవిషత్తు ఛాంపియన్లను తీర్చిదిద్దే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల లక్ష్యంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది.

# మే 12న అన్నమయ్య కళాక్షేత్రంలో హరినామ సంకీర్తన



తిరుపతి ,మే 8 (నగర నిజం న్యూస్ ) మే 12న అన్నమయ్య జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రంలోని గోపాల్ బాబా ఆశ్రమంలో 10 నుంచి 12 గంటల వరకు వెంకటేశ్వర స్వామి నామస్వరన చేయాలని రాష్ట్ర జిల్లా స్థాయి సమన్వయకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామీజీ తెలిపారు..ఈ సందర్బంగా తిరుపతి అనుబంధ క్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి భక్తుల విన్నవించారు. తిరుమల కొండపై కూల్చివేసిన అన్నమాచార్యుల విగ్రహం హనుమంతుని విగ్రహం అన్నమయ్య విగ్రహం తిరిగి పనులు నిర్మించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో హరినామ సంకీర్తన జరగాలి ఇవి నెరవేర్చాలని అన్నమయ్య జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి నామ స్మరణ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు



మేడ్చల్ మల్కాజ్గిరి మే 8 (నగర నిజం న్యూస్ ) ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు ఇచ్చిన బాధ్యతని సక్రమంగా వినియోగించుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ దిశ దశ లను కార్యకర్తలకు మార్గనిర్దేశం చేసారు. మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా! దమ్మాయిగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా తోట నరేష్ పటేల్ ను మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు ‘ బుద్ది శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిదంగా రాష్ట్ర బిజేపీ మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి (పెద్ది)మోహన్ రెడ్డి , మేడ్చల్ రూరల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల విక్రంరెడ్డి ,మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి లను మర్యాదపూర్వకముగా కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా తోట నరేష్ మాట్లాడుతూ నాకు దమ్మాయిగూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షులుగా ఈ అవకాశాన్ని కల్పించినందుకు తనపై నమ్మకం ఉంచి తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి షాయశక్తుల కృషి చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్, బీజేవైఎం కార్యదర్శి విక్రమ్ సింగ్,శేఖర్ చారి, జిల్లా ఓబీసీ మోర్చా కృష్ణ, బిలకంటి దర్మేందర్, బిజెపి 7వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డీ, పద్మావతి, బిజెపి సీనియర్ నాయకులు చక్రపాణి, రగునాథ్ సింగ్, లక్ష్మారెడ్డి, భూత్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, డాక్టర్ బాలయ్య, డాక్టర్ ఆంజనేయులు కుమార్, ఆనంద్, వెంకటేశ్వర్లు, చిరంజీవులు, రవీందర్ రెడ్డీ, ప్రభాకర్, లింగా సంతోష్, సుధాకర్, ప్రణీత్, పూర్ణ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జారీ చేసే సీనియర్ సిటిజన్స్ కార్డుల ప్రయోజనాలపై వయోజనుల్లో అవగాహన

- కాచారం, ధర్మారెడ్డి గ్రామ కమిటీలపై వయోజనుల్లో ఆసక్తి
- ధర్మారెడ్డి ఫ్లెక్సీ ఆవిష్కరణ లో పెద్ద సంఖ్యలో మహిళలు
- ఆకట్టుకున్న ముడుంబై జయమోహనా చార్య, పులుగం చక్రపాణి ప్రసంగాలు



యాదగిరిగుట్ట మే 8 (నగరనిజం) : టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) ఫ్లెక్సీల ఆవిష్కరణ, పోస్టర్లను అతికించే కార్యక్రమాలు గురువారం కాచారం, ధర్మారెడ్డి గ్రామాల్లో విజయవంతంగా కొనసాగింది. వయోజనులు సంఘటితంగా వుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలను సంపూర్ణంగా అందిపుచ్చు కోవచ్చునని మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య, కార్యదర్శి పులుగం చక్రపాణి, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం జారీ చేసే సీనియర్ సిటిజన్స్ కార్డుల ప్రయోజనాలపై వయోజనుల్లో అవగాహన పెరిగింది. గ్రామ టాస్కా కమిటీల ఏర్పాటు సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందని వారన్నారు. జిల్లా నాయకులతో కలిసి వచ్చి టాస్కా కమిటీలను వేస్తామని, నిస్వార్థ సేవే పరమావధిగా పనిచేసే వారు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. టాస్కా సభ్యులు నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.కాచారంలో కదిలిన వయోజనులు కాచారం ఫ్లెక్సీ ఆవిష్కరణ లో పెద్ద సంఖ్యలో వయోజనులు పాల్గొన్నారు. ఎడ్ల రాంరెడ్డి, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ అంజయ్య స్వామి, ఇప్ప రాజయ్య, ఏర్ల బాలరెడ్డి, వంచ మల్లారెడ్డి, గార్ల కృష్ణారెడ్డి, ఎస్ నర్సయ్య, నమిలె మల్లయ్య, బర్ల ఐలయ్య, న్యాయపట్ల సత్తయ్య, ఎస్ అండమ్మ, ఎడ్ల రాజిరెడ్డి, వంగపల్లి పాండయ్య, ఒగ్గు సత్తయ్య, బీబీనగర్ ముత్తయ్య, అంజయ్య, సిద్దెంకి నారాయణ రెడ్డి, సుంచు మల్లయ్య, సిద్దయ్య, ధర్మ మల్లయ్య, ఎం డి రసూల్, అమరెడ్డి మల్లారెడ్డి, దుంపల సాయిరెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

**• ధర్మారెడ్డి మహిళల్లో చైతన్యం**

ధర్మారెడ్డి ఫ్లెక్సీ ఆవిష్కరణ లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని టాస్కా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బండ ఎల్లవ్వ, గవ్వల సుగుణమ్మ, జంగిడి మణెమ్మ, వడ్డే యాదమ్మ, ఆలకుంట్ల ఎల్లమ్మ, ఈర మల్లవ్వ, యాదమ్మ, జంగిడి నర్సమ్మ, గజం బిక్షపతి, ఒగ్గు ఉపేంద్ర, జంగిడి శ్రీనివాసు, రాజ్ కుమార్, గుండ్లపల్లి జయరాములు, కలకుంట్ల రాములు, శ్రీను, నాగపురి అనంతం, మెరుగు సోమయ్య, ఆలకుంట్ల యాదగిరి, ఆరె జయమ్మ, నాగపురి అంజయ్య, మిట్ట రాములు, గూడూరు లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు భారతదేశపు తొలి ‘కంటెంట్ ఫ్యాక్టరీ క్రియేటర్ వర్స్’

- చిన్న వ్యాపారులకు సహాయపడేందుకు 52 కథా గదులతో కూడిన కంటెంట్ సృష్టి కేంద్రం
- చిన్న వ్యాపార యజమానులను కంటెంట్ క్రియేటర్లుగా, ఇన్ఫ్లుయెన్సర్లుగా మార్చే వినూత్న ప్రయత్నం




హైదరాబాద్, మే 8 (నగర నిజం న్యూ స్) డిజిటల్ కథన శక్తితో నడుస్తున్న ఈ కాలంలో, క్రియేటర్ వర్స్ అనేది గేమ్‌చేంజింగ్ కార్యక్రమంగా అవతరించింది. ఇది వ్యాపారవేత్తలు, నిపుణులు, చిన్న వ్యాపార యజమానులను తమ స్వంత బ్రాండ్ అంబాసిడర్లుగా మారుస్తుంది. డాక్టర్ మణి పవిత్ర ం దంతవైద్యురాలు, ఐఎస్బీ పూర్వ విద్యార్థిని, మరియు ప్రముఖ సీరియల్ ఎంటర్ప్రెన్యూర్ ం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇది దేశంలోనే మొట్టమొదటి కంటెంట్ ఫ్యాక్టరీ ం ఒక బూట్‌క్యాంప్, ఇది వ్యాపారులలో ఆత్మవిశ్వాసాన్ని నూరి, వారిని ప్రభావవంతమైన కంటెంట్ క్రియేటర్లుగా తీర్చిదిద్దుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ మణి పవిత్ర మాట్లాడుతూ “మీ కథను మీకంటే బాగా ఎవరూ చెప్పలేరని,వీడియో కంటెంట్ ఇప్పటిదాకా ఉన్న అత్యంత శక్తివంతమైన మీడియం. వ్యాపార యజమానులు, నిపుణులు దీనిని వినియోగించుకుని తమ ప్రభావాన్ని పెంచుకోవాలన్నారు. వీడియో కంటెంట్ సాధారణ సంభాషణ కన్నా 1200 రెట్లు ప్రభావవంతంగా ఉంటుందని, కంటెంట్ సృష్టిపై అవగాహన లేకపోవడంలి చాలా మంది చిన్న వ్యాపార యజమానులకు పెద్ద సమస్యగా మారిందని ఆమె తెలిపారు. “ఇన్ఫ్లుయెన్సర్ కావడం రాకెట్ సైన్స్ కాదు. ఎవరైనా నేర్చుకోవచ్చునాన్నారు. లక్ష మంది వ్యాపార యజమానులను ఇన్ఫ్లుయెన్సర్లుగా మార్చడం వారికోసం ఎప్పటికీ ఉపయోగపడే, ట్రెండింగ్, వైరల్ కంటెంట్‌ను సృష్టించేందుకు తోడ్పడటం మా లక్ష్యమన్నారు.

**• ఇది ఎలా పనిచేస్తుంది:**

ప్రతి శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఆపై 3 రోజుల వీడియో బూట్‌క్యాంప్‌లో చేరవచ్చు, ఇందులో మీరు: 100 స్వీయంగా తయారుచేసిన వీడియోలు సృష్టిస్తారు ఒక సంవత్సరం పాటు సరిపడే కంటెంట్‌ను రూపొందించుకుంటారు స్క్రిప్ట్ రాయడం, కెమెరా ముందు ప్రెజెన్స్, ఐడియేషన్ నేర్చుకుంటారు ప్రొఫెషనల్ మార్కెటింగ్ మెటీరియల్‌తో బయటకు వస్తారులితదుపరి బూట్‌క్యాంప్ మే 30, 2025 నుండి ప్రారంభం అవుతుంది. ఆసక్తిగలవారు ఇప్పుడే రిజిస్టర్ చేసుకుని తమ సొంత బ్రాండ్‌కి సొంతంగా మౌత్‌పీస్‌గా మారొచ్చు. హైదరాబాద్ జూబిలీ హిల్స్‌లో ఉన్న క్రియేటర్ వెర్స్, ఇప్పటికే తమ ప్రారంభ దశలో 250 మందికి పైగా వ్యాపార యజమానులను మార్చింది. ఇప్పుడు ఇది దేశవ్యాప్తంగా విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# భారత ప్రభుత్వానికి ఆవేర్ సంస్థ సంపూర్ణ మద్దతు

## ఆవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ



మహేశ్వరం మే 08 (నగరనిజం) :భారత పౌరులను అతికిరాతకంగా కాల్చిచంపిన చర్యను ఆవేర్ సంస్థ తీవ్రంగా ఖండిస్తుందని ఆవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని భగవతిపురం లో గల శ్రీ మాధవన్ జి హాస్పిటల్ లో ఆవేర్ సంస్థ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఆవేర్ సంస్థ డైరెక్టర్ జనరల్ రాజ వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండాను ఎగరవేసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 40 మంది ఆవేర్ సంస్థ సభ్యులు మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను తయారుచేసి మనదేశంలోకి దాడులకు తెగబడడానికి పాల్పడుతుందని వారు అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న కవ్వింపు చర్యలకు భారత ప్రభుత్వం దీటుగా సమాధానం చెప్తుందని వారు సంతోషం వ్యక్తం పరిచారు. భారత ప్రభుత్వానికి ఆవేర్ సంస్థ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, వరుణ్, తరుణ్, రమకాంత్, వెంకన్న, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ మున్నమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబాని ఆర్థిక సాయం అందచేసిన 22 వ వార్డు ప్రజా సేవకుడు - మెకానిక్ శ్రీనన్న



వనపర్తి జిల్లా: నగర నిజం మే 9 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి జిల్లా కేంద్రంలో నీ 22వ వార్డు భగత్ సింగ్ నగర్ ఈద్గా మసీద్ దగ్గర నివాసం ఉంటున్న మహ్మద్ మున్నమ్మ ఈ రోజు అనారోగ్యం తో మరణించడం జరిగింది. గురువారం నాడు మైనార్టీ నాయకులు మున్నమ్మ మరణించిన విషయం తెలుసుకున్న 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను కి తెలియజేయగ వారు వెంటనే వచ్చి మృతి దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,వారిని ఓదార్చి,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన 22 వార్డు ప్రజల పక్షాన నిలబడే ప్రజా నాయకుడు మెకానిక్ శ్రీను. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ శ్రీను తో పాటు పాటు వాజీద్అలీఖాన్,రాజు,యాది,బాలకృష్ణ,మహమూద్, మెకానిక్ శ్రీనన్న అభిమానం బృందం తదితరులు ఉన్నారు

# విద్యార్థులు, యువత వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు (టీయూడబ్ల్యూజే -ఐజేయూ) ఎం. డి సలీమ్ పాషా



శంకర్ పల్లి మే 08 (నగర నిజం):విద్యార్థులు యువత వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజె) అధ్యక్షులు ఎం.డి సలీం పాషా పిలుపునిచ్చారు. గురువారం మోకీల గ్రామంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ శిక్షణా తరగతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టి సెల్ ఫోన్, టీవీలకు దూరం అవ్వాలన్నారు.ఇలాంటి వేసవి శిబిరాల ద్వారా కోచ్ ల ద్వారా మంచి శిక్షణా పొంది,మెళుకువలు తెలుసుకొని వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలన్నారు.గతంలో వేసవి క్రీడా శిబిరాలు గ్రేటర్ హైదరాబాద్, అర్బన్ ప్రాంతలకే పరిమితం అయ్యేవని,నేడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం శుభ పరిణామం అన్నారు.మట్టిలో మాణిక్యాలను వెలికితియాటానికి ఇలాంటి శిబిరాలు దోహదం చేస్తాయన్నారు.మోకీల గ్రామానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయ సంఘ నేత,ఎందరో యువ క్రీడాకారులను తీర్చిదిద్దిన పాప గారి ఆశీర్వాదం ప్రత్యేక చొరవ తీసుకుని ఈ క్రీడా శిబిరం విజయవంతం చేయటానికి చేస్తున్న కృషిని సలీమ్ పాషా కొనియాడారు. స్వతహాగా క్రీడాకారునిగా,క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నా శిబిరం ఇంచార్జ్ పాప గారి ఆశీర్వాదం సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.ఈ శిబిరంలో పాల్గొంటున్న వారు భవిష్యత్తులో బాగా రాణించాలని, ఈ ప్రాంతానికి,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు, కోచ్ లకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించి వారందరికీ అభినందించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,శిబిరం ఇంచార్జ్ పాప గారి ఆశీర్వాదం మాట్లాడుతూ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో ప్రతి ఏటా ఈ వేసవి శిభిరాన్నీ నిర్వహిస్తున్నట్లు,13 సంవత్సరాలుగా కొనసాగుతుందన్నదన్నారు.గ్రామంలో క్రీడా ప్రాంగణానికి మంచి,స్థలాన్ని కేటాయించి,అన్ని సౌకర్యాలు కల్పించిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రతి రోజు మోకీల,కొండకల్,బుల్కాపూర్,వెలిమేల,మోకీల తండా, కొండకల్ తండాల నుండి సుమారు 50 మంది హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# రైతులు వ్యవసాయంలో పాటించవలసిన సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

- అగ్రికల్చర్ కమీషన్ అండ్ వెల్ఫేర్ మెంబర్ సభావత్ రాములు నాయక్
- ఏర్వగూడ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం



శంకర్‌పల్లి మే 08 (నగర నిజం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగహన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, ఎర్వగూడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని అగ్రికల్చర్ కమిషన్ అండ్ వెల్ఫేర్ మెంబర్ శ్రీ సభావత్ రాములు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో పాటించవలసిన సాంకేతికత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి శాస్త్రవేతలు వచ్చి అవగాహన కల్పిస్తారని,శాస్త్రవేతలు చెప్పే సూచనల ప్రకారం నాణ్యమైన విత్తనాలను వేసుకొని ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడితో రైతు లాభాలను పొందాలని,లాభదాయమైన పంటలను వేయాలని కోరారు. అదేవిధంగా రైతులు చిరుధాన్యాల సాగు వైపు కూడా మొగ్గు చూపాలని తద్వారా అధిక లాభాలు పొందాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ శర్మ మాట్లాడుతూ పంట మార్పిడి చేసుకోవాలని అదేవిధంగా ప్రతి రైతు కూడా తన పొలంలోని మట్టి నమూనాల సేకరించి భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాల ఆధారంగా ఎరువులను మాత్రమే వాడాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గులాబీ సాగులో చీడపీడల నివారణ గురించి తెలియజేయడం జరిగింది. ఏ డీ ఏ చేవెళ్ల సురేష్ బాబు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలని అదేవిధంగా విత్తన శుద్ధి చేసుకుని తదుపరి విత్తనాలు నాటాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ పి .సురేష్ బాబు , పి .మనీషా (ఏ ఈ ఓ) సి. మల్లేష్ (ఏ ఎమ్ సి ) డాక్టర్ ఎస్.హరీష్ కుమార్ శర్మ(ఏ డీ యూనిట్ హెడ్),డాక్టర్. లక్ష్మీ బెల్లా (అసిస్టెంట్ ప్రొఫెసర్ ) శాస్త్రవేత్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్నికి దోహదపడతాయి

- మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి
- బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి



శంకర్ పల్లి మే 08 (నగర నిజం): శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో గురువారం బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను శంకర్ పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి క్రికెట్ కోచ్ రంజి ప్లేయర్స్ మల్లికార్జున్ ను అభినందించారు. మాజీ ఎంపీపీ వారితో క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో బొడ్డు పాపిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# చిరందాసు ధనుంజయకు ఘన సన్మానం



చౌటుప్పల్ మే 8 (నగర నిజం) :భారతీయ చలనచిత్ర ప్రముఖ దర్శకుడు కీర్తిశేషులు దాదా సాహెబ్ ఆర్కే మెమోరియల్ అవార్డు అందుకున్న చౌటుప్పల్ నివాసి నల్గొండ జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ ని అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది బాల్యం వెంకటాచలం, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ధర్మకర్త గుర్రం వెంకటేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ధనంజయ మాట్లాడుతూ తెలంగాణ బాపు కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవిత కాలంలో బడుగు బలహీన వర్గాలకు మన ప్రాంత ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా తెలంగాణ మొదటి నుండి ఉద్యమానికి జీవం పోసిన కొండ లక్ష్మణ్ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం నిర్మించినందుకు నా యొక్క జన్మ ధన్యమైందని తెలియజేశారు. త్వరలో పోచంపల్లి డిజైన్ల విషయంలో నైపుణ్యతను కలిగి ఆర్థికంగాస్థోమత లేక ఎంతోమంది నేత కార్మికులు మరుగున పడుతున్నారు డాక్యుమెంటరీ చిత్రానికి ప్రయత్నం చేస్తున్నాం అని తెలియజేశారు.

# మాల మహానాడు చౌటుప్పల్ మండల అధ్యక్షుడిగా జువ్వి నర్సింహా ఎన్నిక



చౌటుప్పల్ మే 8 (నగర నిజం) :చౌటుప్పల్ మండల మాల మహానాడు అధ్యక్షుడిగా జువ్వి నరసింహ ఎన్నికయ్యారు. గురువారం చౌటుప్పల పట్టణ కేంద్రంలోని షాదిఖానలో చౌటుప్పల్ మండల మాల మహానాడు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జువ్వి నరసింహ, ఉపాధ్యక్షుడిగా జువ్వి రఘుపతి, సరిపెల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శి సంగం నరసింహులు, సహాయ కార్యదర్శులుగా కట్ట రత్నయ్య, దౌడీ యాదగిరి, జువ్వి శివ, చేపూరి వెంకటేశం, బుట్టి రాము, అనిమల్ల యాదయ్య సాంస్కృతిక కార్యదర్శిగా యనమల సంజీవ, ప్రచార కార్యదర్శిగా సాతిరి మధు, కోశాధికారిగా మండారి మార్కు, మరో పదిమంది మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జువ్వి నరసింహ మాట్లాడుతూ చౌటుప్పల మండలంలో మాలలను చైతన్యం చేసి మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాల మహానాడు కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నర్సింహా ఎన్నిక పట్ల పలువురు మాలనాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నూతన బ్రాండ్ ప్రచారం ఆవిష్కరణ




హైదరాబాద్ / నగరనిజం : సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ తమ తాజా బ్రాండ్ ప్రచారణ 'ఫాంటసీ జరూరీ హై'ని ప్రారంభించింది. దీనిలో అత్యంత కీలకంగా ఒక ఉత్తేజకరమైన హిందీ కవిత ఉందని, దీనిని సినిమా రూపంలో అనువదించారనిఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్‌లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ చెప్పారు. జాతీయ అవార్డు గెలుచుకున్న గేయ రచయిత నేపథ్య గాయకుడు స్వానంద్కిర్కిరే రాయగా, బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ పఠించిన ఈ కవిత శ్రోతలను రోజువారీ జీవితంలోని దినచర్య నుండి ఫాంటసీ యొక్క అపరిమిత అవకాశాలకు విచిత్రమైన,ప్రతిబింబించే ప్రయాణంలో తీసుకెళుతుందన్నారు. బ్రాండ్ యొక్క ప్రతిపాదన "హర్ దిల్ కీ ఫాంటసీ"కి అనుగుణంగా, సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ, ప్రజలు ఊహించే, తప్పించుకునే మరియు వ్యక్తీకరించే అనంతమైన మార్గాలను పెద్ద మరియు చిన్న క్షణాలతో వేడుక జరుపుకుంటూనే ఉంది. ట్రాఫిక్ జామ్‌ల నుండి గ్రహాంతర యుద్ధాల వరకు, ఆఫీసు దినచర్యల నుండి అద్భుత కథల పరివర్తనల వరకు, ఈ చిత్రం ఊహ యొక్క లెక్కలేనన్ని అవతారాలను ఒడిసి పడుతుందన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ల - యజమానులకు నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవు

**నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఆత్మకూరు- ఎస్ ఐ నరేందర్**



వనపర్తి జిల్లా: నగర నిజం మే 9(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) : వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లు మరియు యజమానులకు ట్రాఫిక్ భద్రతపై గురువారం నాడు అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో ట్రాక్టర్ డ్రైవర్లు మరియు ఓనర్లకు ఈ క్రింది సూచనలు చేయడం జరిగింది. ఈ విధంగా నిబంధనలు పాటించాలని సూచించారు1. ట్రాక్టర్ డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. 2. ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మరియు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి. 3. ట్రాక్టర్ ఇంజన్ పై డ్రైవర్ తప్ప ఎవరిని ఎక్కించుకోరాదు. 4. ట్రాక్టర్లలకు తప్పనిసరిగా ముందు వెనక మరియు ట్రాలీకి నెంబర్ ప్లేట్ బిగించుకోవలెను. 5. మద్యం సేవించి ట్రాక్టర్లు నడపరాదు 6. అతివేగంగా మరియు అజాగ్రత్తగా ట్రాక్టర్లను నడపరాదు 7. చిన్నపిల్లలకు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు ట్రాక్టర్ నడపడానికి అనుమతించరాదు. 8. ట్రాక్టర్లకు రాత్రి సమయంలో గుర్తించుటకు ఈ సులభంగా ఉండే విధంగా రేడియం స్టిక్కర్లను ఈ సందర్భంగా అతికించడం జరిగింది.9. అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని చెప్పడం జరిగింది. 10. మైనింగ్ శాఖ నుంచి మెసేజ్లు వస్తేనే ఇసుక రవాణా చేయాలి. 11. ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.12. రోడ్డు ప్రమాదాల నివారించుటకు తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. 13. ట్రాక్టర్ల పై ప్రయాణికులను ఎక్కించుకోరాదు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకుంటున్న ఈ ముందడుగులో భాగంగా, ట్రాక్టర్లకు రాత్రి సమయంలో సులభంగా గుర్తించడం కోసం రేడియం స్టిక్కర్లు కూడా అంటించాడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్ఐ నరేందర్ మరియు గ్రామ విలేజ్ పోలీస్ సిబ్బంది హరికృష్ణ మరియు బాలరాజు పాల్గొనడం జరిగింది.

# డ్రైనేజ్ కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి

## తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్



నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం మే 9: కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చుక్కాయిపల్లి మూడో వార్డులో డ్రైనేజీ కాలువల కోసం గుంతలు తీసి దాదాపుగా నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు సదరు కాంట్రాక్టర్ తెల్ల రాళ్లపల్లి రవి పట్టించుకోకపోతే గుంతలు ఎందుకు తీసినట్లు సమాధానం చెప్పాలని గురువారం నాడు కాలువలను పర్యటించిన, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో కాంట్రాక్టర్ ని డిమాండ్ చేయడం జరిగింది. నీకు పని చేతకాకపోతే వదిలేయండి. వేరే వాళ్ళు చూసుకుంటారు అంతేకానీ మూడో వాడు పురవీధుల గుండా గుంతలు తీసి అడ్డగోలుగా మట్టి రోడ్డుమీద పారబోసి పాదాచారులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నందుకు, కాంట్రాక్టర్ తెల్ల రాళ్ల పల్లి రవి పైన కొల్లాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మంత్రివర్యులు యాక్షన్ తీసుకోవాల్సిందిగా మంత్రి కి డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు. ఇదే సేమ్ టు సేమ్ వర్కు మూడో వార్డులో ఇతనే చేయించాడు పూర్తిగా సంపూర్ణంగా అమలు చేయడం జరిగింది. మరి మూడో వార్డు దళిత కాలనీ విషయానికి వచ్చేసరికి ఈ తెల్ల రాళ్లపల్లి రవి కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో నాలుగు నెలల నుంచి వార్డు ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. తెల్ల రాళ్లపల్లి రవి మీకు చేతనైతే మీకు ఒకరోజు టైం ఇస్తున్నాం. చేతనైతే పనిచేయండి. కానీ మీరు గుంతలు తీయడం వల్ల అందులో చాలా మంది పాదాచారులు ముసలి వాళ్లు గుంతలో పడిపోయి దెబ్బలు తగిలించుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి కాబట్టి? నీకు తెలంగాణ మాదిగ దండోరా తరపునుంచి డిమాండ్ చేస్తా ఉన్నా, నీకు పని చేయడం చేతకాదు! కాబట్టి తీసిన గుంతలను వెంటనే పూడ్చివేయమని లేనియెడల కచ్చితంగా మంత్రి గారి దృష్టికి మరియు నగర పంచాయతీ కమిషనర్ కి ఫిర్యాదు చేయవలసి వస్తుంది అని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి






వనపర్తి జిల్లా: నగర నిజం మే 9గోపాల్ పేట మండలంలోని( కేంద్రంలో) కొంకలి తిరుపతమ్మ,,, కీ!!శే!! శ్రీనివాసులు ఆహ్వాన మేరకు వారి ఏకైక కుమారుడు శివకుమార్,,నాగరాణి, గురువారం నాడు వివాహ మహెూత్సవానికి పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి. హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి యువసేన నాయకుడు విష్ణు. శ్రీకాంత్, జయరాం. ప్రవీణ్. శ్రీను. దర్గయ్య వారి కుటుంబ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. జూపల్లి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదించిన

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్



వనపర్తి జిల్లా: నగర నిజం మే 9 గురువారం నాడు ఆహ్వానం మేరకు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాజీ జడ్పీటీసీ రవి మహ్మదాపూర్ గ్రామానికి చెందినటువంటి కేశపాగా రాములు ఆహ్వానం మేరకు పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన విజయకుమార్, భార్గవి వివాహానికి వెళ్లి వదువరులను ఆశీర్వదించడం జరిగింది ఇట్టి వివాహ వేడుకలకు మాజీ సర్పంచ్ జయరాములు సాగర్, జూపల్లి యువసేన నాయకులు విష్ణు,గద్వాల రాజు, ఎలక్ట్రిసిటీ ఆపరేటర్ రామచంద్రయ్య,నెంబర్ కురుమయ్య, కేతపల్లి బాలస్వామి,తదితరులు పాల్గొనడం జరిగింది.

NN NEWS

నగర నిజం

NN NEWS నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE